# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 28
మార్చి 2026


# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన విలాసాగర్ గ్రామస్తులు

**శివాలయ నిర్మాణానికి ఆర్థిక చేయూతను అందిస్తా**

**ఆలయ కమిటీ హామీ ఇచ్చిన కేంద్రమంత్రి**

**జమ్మికుంట, మార్చి 27 (నినాదం)**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను శుక్రవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో కలిశారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణానికి ఆర్థిక చేయూత ను అందించాలని గ్రామస్తులు కేంద్రమంత్రి సంజయ్ ను కోరారు. దానికి స్పందించిన కేంద్ర మంత్రి సంజయ్ తప్పకుండా తన వంతు సహాయాన్ని అందిస్తానని 5 లక్షల రూపాయల విరాళాన్ని ఇవ్వడానికి హామీ ఇచ్చినట్లు శివాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి దాతలు అందిస్తున్న సహకారం మర్చిపోలేనిదని అన్నారు. ఆలయ నిర్మాణానికి స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తూ శివాలయం నిర్మాణానికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు



ఉండాలని త్వరలోనే దాతల సహకారంతో ఆలయాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ తిప్పారపు బాబురావు గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ తోపాటు గ్రామపంచాయతీ



పాలకవర్గం పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, మార్చి 27(నినాదం ):**
ఖమ్మం నందు పలు డివిజన్లలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ కృష్ణ,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,పసుమర్తి రామ్మోహన్, నాయకులు బోజెండ్ల రామ్మోహన్,బండారి శ్రీను, యూత్ అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్,మాటేటి కిరణ్, ఎస్టి సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్,బాలాజీ,రాధాకృష్ణ, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు, కంచర్ల దయాకర్,గౌతమ్ బాబా,మోరంపూడి సాయి,రమేష్,రవి,రాము జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా శ్రీరామనవమి వేడుకలు

**- ఎస్.కె. ఖదీర్ ఆధ్వర్యంలో మజ్జిగ, పానకం పంపిణీ**



**కొత్తగూడెం, మార్చి27(నినాదం):**
శ్రీనగర్‌లో శ్రీరామనవమి సందర్భంగా కులమతాలకు అతీతంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 12వ వార్డ్ మెంబర్ ఎస్.కె. ఖదీర్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. వేడుకల్లో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీరాముడి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు కాలనీ పెద్దలు లగడపాటి రమేష్, రాసిక్, వాహబ్, మహబూబ్, జమాల్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత లేదు పుకార్లు నమ్మవద్దు



**కోదాడ,మార్చి 27(నినాదం):** కోదాడ నియోజకవర్గంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదని బీజేపీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లె బో యిన వెంకటేష్ బాబు తెలి పారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గ్యాస్ గోడౌన్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీ లించారు. గ్యాస్ సరఫరా నిరంతరం కొనసాగుతోం దని, బుక్ చేసిన వారికి సిలిండర్లు సమయానికి అందుతున్నాయని చెప్పారు. కొందరు బ్లాక్ మార్కెట్ కోసం కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంధనాల కొరతపై సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా బీజేపీ తరఫున అడ్డుకుంటామని హెచ్చరించారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌కుమార్



**చింతపల్లి, మార్చి 27(నినాదం)**
మండలంలోని మాల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్స వంలో బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మా జీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, శ్రీ సీతా రాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికత మన జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుప్రాన్ పేటలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**మునుగోడు, మార్చి 27 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట గ్రామంలో, శ్రీరామనవమి సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం యాదవ్ పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేద పండితులు మనోజ్ శర్మ, గురు స్వామి మాధవరెడ్డి మంత్రో ఉచ్చరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం అన్నప్రసాద పోషకులు దండుగుల వెంకటేష్ సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో, గ్రామ ఉపసర్పంచ్ ముద్దం రమేష్ యాదవ్ వార్డు సభ్యులు నర్రా అలివేలు, బొజ్జ స్వామి, పోచమోని అండాలు, బక్కతట్ల శ్రీకాంత్ యాదవ్, ఏర్పుల జ్యోతి, ఏర్పుల శ్రీశైలం యాదవ్, వర్కారి బాలకృష్ణ మంటిపల్లి మల్లయ్య యాదవ్, గంధం భాగ్యమ్మ, అర్జాల యాదగిరి రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బక్కతట్ల లింగస్వామి యాదవ్, మాజీ సర్పంచ్ అల్మాస్ పేట కిష్టయ్య, మాజీ భారాస అధ్యక్షుడు బక్కతట్ల యాదగిరి యాదవ్, నార్లకొండ నరసింహ, ఎర్ర శ్రీధర్, బక్కతట్ల సాయికుమార్, పోచమోని పవన్ యాదవ్ గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి రూ. 19 వేలు ఆర్థిక సహాయం



**కమలాపూర్ మార్చి 27 (నినాదం) :**
మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన గజేవెల్లి రాజారత్నం గత నెలలో మృతి చెం దారు. 1982 -83 సంవత్సరం పదవ తరగతిచదివిన రాజా రత్నం మిత్రులు 19 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు శుక్రవారం అంద చేశారు. ఈ కార్యక్రమంలో తోట సురేష్, వేముల సత్యం, బోనగాని సంపత్,మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**కాగజ్ నగర్ మార్చి 27(నినాదం):**

చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణం అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారాముల కల్యాణ మహోత్సవం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక పెంచుతాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ అద్దాల మల్లేష్ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ వంటి పనులు చేపట్టాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి, త్వరలోనే అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ



కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, వార్డు సభ్యులు అంగోళ్ళ చిలుకయ్య, యువ నాయకులు విజయ్, ఆలయ కమిటీ చైర్మన్ అద్దాల మల్లేష్, వైస్ చైర్మన్ జాగరి శ్రీశైలం, కమిటీ సభ్యులు, హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## పెయింటర్స్ కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**టియుసిఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్**

**అమరచింత, మార్చి 27, (నినాదం):**
ప్రమాదకర వృత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తున్న పెయింటర్స్ ను ప్రభుత్వాలు ఆదుకోవాలని టి యు సి ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో ఆత్మకూరు, అమరచింత ఉమ్మడి మండల పెయింటర్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో ప్రధాన భూమిక పోషించేవారు పెయింటర్స్ కార్మికులు ఇది చాలా ప్రమాదమైన వృత్తి అనుకోకుండా ప్రమాదాలు జరిగే ప్రాణ నష్టం జరగవచ్చు నిరంతరం పెయింట్ వాడడం వల్ల అందులోని రసాయనాల వల్ల వర్కర్స్కు రక రకాల ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు ఆయారంగ కార్మికులకు చేయూతనివ్వాలని పెయింటర్స్ పరిశ్రమలతో వారికి 20 లక్షల ప్రమాద బీమా ను ఏర్పాటు చేయాలని దీన్ని లేబర్ ఆఫీసుల్లో సర్వే చేసి వారికి అందేటట్లు చేయాలని ప్రభుత్వ దవాఖానాలతో పాటు ప్రైవేటు హాస్పిటల్లో కూడా వారికి అనేక రోగాలు



వస్తాయి కనుక ఉచిత వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వారికి ఇంటి వసతి కల్పించాలని జీవనోపాధిని వృద్ధి చేసుకోవడానికి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకులో లక్షలు రుణాలు ఇవ్వాలని కోరినారు నిర్మాణ రంగానికి సంబంధించిన గుర్తింపు కార్డులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు వీటి సాధన కోసం జిల్లాలోని పెయింటర్స్ కార్మికులందరూ ఐక్యమై ప్రభుత్వాలతో పై సమస్యలను సాధించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్ కురుమూర్తి పాల్గొన్నారు.

## అమరచింతలో వైభవంగా సీతారాముల కల్యాణం

**అమరచింత, మార్చి 27, (నినాదం):**
అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించేందుకు మునిసిపాలిటీ లోని ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవానికి మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి, ఎస్ఐ స్వాతి, కౌన్సిలర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పుర ప్రముఖులు హాజరయ్యారు. సాయంత్రం హిందువాహిని ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.



## బీజేపీకి బిగ్ షాక్... కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ కార్పొరేటర్‌లు

**మంచిర్యాల, మార్చి 27 (నినాదం):** మంచిర్యాల్ కార్పొరేషన్ లో ఇద్దరు కార్పొరేటర్ లు బిజెపికి షాక్ ఇచ్చారు. వారు బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ పార్టీ కి చెందిన 05వ డివిజన్ కార్పొరేటర్ తోటపెల్లి రాజేశ్వరి మరియు 06వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ , డిప్యూటీ మేయర్ సల్ల రమ్య కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 27 (నినాదం) :**
వనపర్తి పట్టణంలో బాలిక పై జరిగిన సంఘటన దురదృష్టకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకురాలు ఖమ్మర్ రహెమాన్ అన్నారు. శుక్రవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



కొందరు ప్రతిపక్ష మైనారిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించడం లేదని అంటున్నారని, ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్ళి పరామర్శించి వారితో మాట్లాడారని చెప్పారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో వారు మాట్లాడి నిందితుడిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. ఇటువంటి ఘటనలు వనపర్తిలో జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు ఎవరు చేసిన, ఎవరు సహకరించిన కఠినమైన చర్యలు పోలీసులు తీసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు చిట్టెమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

**-టీఎస్టీఆర్ఎస్ బాలురుప్రిన్సిపాల్ ముజీబుద్దిన్**



**మిర్యాలగూడ మార్చి 27(నినాదం):**
మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో మార్చి 29 ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యా హ్నం 12. 30 వరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి ముజీబుద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**మునుగోడు, మార్చి 27 (నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు లో బుచ్చాలు బంగ్లా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో... శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కర్నాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యుల సమక్షంలో, పురోహితులు మునగాల శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాముల వారి కళ్యాణం తిలకించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రాముని ఆశీస్సులు ఉండాలని సుఖ సంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు కర్నాటి శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**అమరచింత, మార్చి 27, (నినాదం):**
అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన చాకలి రవి కిడ్నీ వైఫల్యంతో అకాల మరణం చెందారు. ఇంటి పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడడం గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. ఒక నిరుపేద కుటుంబం తమ ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఎంతో కష్టాల్లో ఉన్న ఈ సమయంలో నందిమల్ల యువ స్పందన బృందం ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. ఈ క్రమంలోనే మన గ్రామ యువత దాతలు 18100/ విరాళాలు సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి సర్పంచు రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే గ్రామంలో ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు అందరం కలిసి ముందుకు రావాలని కోరారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం అందచేత



**కమలాపూర్ మార్చి 27 (నినాదం) :**
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద కుటుం బం ఉప్పులేటి రాజేష్ కుమార్తె ఉప్పులేటి సంధ్యారాణి అనారో గ్యంతో గత నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. కమలాపూర్ మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు శుక్రవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాట్ల ఐలయ్య,పురుషోత్తం, మాట్ల దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
28 మార్చి 2026

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి

### కలెక్టర్ ఆదేశాలు



**నల్లబెల్లి,మార్చి 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి జిల్లాలో సాగునీటి వనరులను విస్తరించే కీలకమైన దేవాదుల జె. చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రాజెక్ట్ పురోగతిపై సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి, వర్ధన్నపేట, నల్లబెల్లి మండలాల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అనుబంధ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలనిసూచించారు. ప్రతి మండలానికి ప్రత్యేక దృష్టితో పనులను విభజించి, ముందస్తు నివేదికలను సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, ప్రజల సమస్యలనుసహానుభూతితో పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలు సమయంలో రైతులు, భూస్వాములు ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, వారికి తగిన పరిహారం, న్యాయం కల్పించాలన్నారు. ఇదే సమయంలో, ప్రాజెక్ట్ పనులు నిరవధికంగా కొనసాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖల మధ్య సమగ్ర సమన్వయం ఉంటేనే పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, ఆర్డీఓలు సుమ, ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**పాలేరు, మార్చి 27( నినాదం):** నేలకొండపల్లి శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో బైరాగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో రామాలయంలో ఆంజనేయ స్వామి గుడిలో భక్త రామదాసు ధ్యాన మందిరం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పూజారులు రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.


## వాడ, వాడన రాములోరి కళ్యాణం



**పాలేరు మార్చి 27( నినాదం):** నేలకొండపల్లి మండలంలోని ప్రతీ వాడ, వాడన శ్రీరాములోరి కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భక్తరామదాసు ధ్యాన మందిరంలో జరిగిన కళ్యాణ వేడుకలలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రామిరెడ్డి  పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలోని ఉత్సవ విగ్రహాలతో పాటు రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. మండలం లోని నాచేపల్లి, కొత్తకొత్తూరు. మంగాపురంతండా గ్రామాలలో జరిగిన రాములోరి కళ్యాణం తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతులు 'అంజిని, వెంకన్న, బొందయ్య, భద్రయ్య. ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కుక్కల నరేష్, కడియాల నరేష్, మేకల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం పంచముఖి హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు,/జిన్నారం, మార్చి 27 (నినాదం):** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో దోహదపడతాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో  నూతనంగా నిర్మించిన 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం దేవాలయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్చెరు నియోజకవర్గంలోనే అతిపెద్ద పంచముఖి హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

### ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

### గ్రామాల్లో పండుగ వాతావరణం

**నల్లబెల్లి, మార్చి 27 (నినాదం):**
శ్రీరామ నవమి సందర్భంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పలు గ్రామాల్లో వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామునే భక్తులు సంప్రదాయానుసారం అలుకు పూతలు ఆచరించి, పవిత్ర స్నానాలు చేసి కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చారు. ఆలయాల్లో వైభవంగా పూజలుమంగళ తోరణాలు, పుష్పాల అలంకరణలు, విద్యుత్ దీపాలతో దేవాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ సీతారాముల విగ్రహాలను గంధం, కుంకుమ, తులసి, పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించిశోభాయమానంగా నిలిపారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలు, మంగళ హారతుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవం ప్రధాన ఆకర్షణసీతారాముల కళ్యాణం వేడుకలు మండలవ్యాప్తంగా ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా కళ్యాణం నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని హారతులు ఇచ్చి దైవ ఆశీస్సులు పొందారు. కొబ్బరికాయలు, పండ్లు, పూలతో నైవేద్యాలు సమర్పించారు. గ్రామాల్లో పండుగ సందడి,మహిళలు పట్టు వస్త్రాలు ధరించి, పిల్లలు పసుపు-తెలుపు దుస్తులతో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటి ముందు రంగవల్లులు వేసి, దీపాలు వెలిగించడంతో పండుగ శోభ మరింత పెరిగింది. ఊరంతా భక్తి పారవశ్యంతో కోలాహలంగా మారింది. సామూహిక భాగస్వామ్యం



శాంతి సందేశం,గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, అభివృద్ధి కమిటీలు కలిసి కార్యక్రమాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా గ్రామస్తులు ఒక్కచోట చేరి శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీరాముని ఆశీస్సులు కోరుకున్నారు. భజనలు, నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం,భక్తులు శ్రీరామ నామస్మరణలో నిమగ్నమై అష్టోత్తర శతనామావళి, శ్రీరామ సహస్రనామాలు, అష్టకాలు, స్తోత్రాలు పఠించారు. ఆలయ ప్రాంగణాల్లో భజనలు, కీర్తనలు మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**అన్నదాన కార్యక్రమాలు**

కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదంగా భోజనాలు వడ్డించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొని సామూహిక భోజనాన్ని ఆస్వాదించారు. ముచ్చింపుల తండాలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం గ్రామ సర్పంచ్ మచ్చిక రవీందర్, కాల్వ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గుగులోత్ అనిత సురేందర్ నాయక్ అన్నదానం నిర్వహించారు. ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండలం



అంతటా ఉత్సవ వాతావరణంనార్కపేట, రుద్రయ్యగూడెం, మామిండ్ల వీరయ్యపల్లి, నందిగామ, రేలకుంట, లెంకలపల్లి తదితర గ్రామాల్లో శ్రీరామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. భక్తుల ఉత్సాహంతో మండలం మొత్తం పండుగ శోభతో కళకళలాడింది.



## కొత్త-కొత్తూరు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు





**పాలేరు, మార్చి 27( నినాదం)**
నేలకొండపల్లి మండలం కొత్త-కొత్తూరు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఆ ఊరి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు ఘనముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి హిందువుల పవిత్రమైన పండుగ. ఇది విష్ణువు ఏడవ అవతారమైన శ్రీరాముని జన్మదినోత్సవం. చైత్ర మాసం, శుక్ల పక్షం, తొమ్మిదవ రోజు (నవమి), పునర్వసు నక్షత్రంలో రాముడు జన్మించాడు. 2026లో ఈ పండుగను మార్చి 27న వైభవంగా జరుపుకుంటారు. ఈ రోజున సీతారాముల కళ్యాణం నిర్వహించడం, భజనలు, రామాయణ పారాయణం ప్రత్యేకత. శ్రీరామనవమి ప్రత్యేకతలు, వివరించారు. జన్మ వృత్తాంతం, శ్రీరాముడు అయోధ్యలో దశరథుడు, కౌసల్య దంపతులకు, మధ్యాహ్నం 12 గంటలకు (అభిజిత్ ముహూర్తం) జన్మించాడు. అని, వివరించారు,భక్తులు తెల్లవారుజామున స్నానమాచరించి, రాముని ఫోటోను లేదా విగ్రహాన్ని పూజిస్తారు. రామునికి పండ్లు, నైవేద్యాలు సమర్పిస్తారు. సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి నాడు రామాలయాల్లో సీతారాముల కల్యాణం అత్యంత వైభవోపేతంగా జరుపుతారు. భక్తులు ఈ కల్యాణాన్ని చూడటం చాలా శుభప్రదంగా భావిస్తారు. ఈ పండుగ రోజున ప్రత్యేకంగా పానకం, వడపప్పు నైవేద్యంగా సమర్పిస్తారు. వసంత ఋతువు వేడిని తట్టుకోవడానికి ఇది మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు  బిజెపి బూత్ అధ్యక్షుడు తోగంటి నాగచారి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు



### • ఖరీదైన ఫోన్లు స్వాధీనం చేసుకున్న సీసీఎస్ పోలీసులు

**వికారాబాద్, మార్చి 27(నినాదం):** వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో ఖరీదైన సెల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలను నివారించడానికి  జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్, ఐ సీ  బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ సీ ఐ రఘు కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలోని వికారాబాద్ బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సెల్ ఫోన్ దొంగతన కేసులపై దర్యాప్తు ప్రారంభించిన సీసీఎస్ బృందం, సీసీటీవీ ఫుటేజ్ టెక్నికల్ ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను గుర్తించింది. ఈ క్రమంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, కే.రవి అలియాస్ గౌరి, డోన్ మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తనతో పాటు మరో ఐదుగురు పెద్దవారు  ముగ్గురు మైనర్ బాలుర సహాయంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో జిల్లాలోని రద్దీ ప్రాంతాలలో దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ముఠా సభ్యులు ఆటోలు, బైక్‌లపై తిరుగుతూ, రద్దీ మార్కెట్‌లలో ఖరీదైన సెల్ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకుని, ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా లేని సమయంలో మైనర్ బాలురతో దొంగతనాలు చేయించేవారు. అనంతరం సెల్ ఫోన్‌లను వెంటనే ముఠా సభ్యుల మధ్య మార్చుకుంటూ ఆధారాలు లేకుండా చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. సిసిఎస్ పోలీసులు, వికారాబాద్ పోలీసులు నిందితులు  అద్దెకు తీసుకున్న నివాస ప్రాంతంలో సోదాలు నిర్వహించి, మొత్తం 25 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసులో నిందితులుగా కే. రవి అలియాస్ గౌరి, బి. మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్ మరియు సంపంగి తిరుపతి లను గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా సీ ఐ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ రద్దీ ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖరీదైన మొబైల్ ఫోన్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

సెల్ ఫోన్ దొంగతనాలు చిన్న నేరాలు కావని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు చెప్పారు. అరెస్టయిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. కె.రవి అలియాస్ గౌరి, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. బి.మహేష్, మహబూబ్ నగర్ జిల్లా, ఆకుల కార్తీక్ శేరిలింగంపల్లి, హైదరాబాద్. వడ్డే మురళి, జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా. వడ్డే వెంకటేష్, బాలానగర్, మహబూబ్ నగర్ జిల్లా సంపంగి తిరుపతి,  పాపిరెడ్డి కాలనీ, హైదరాబాద్. స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లు వికారాబాద్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ లలో చోరీ అయిన సెల్ సెల్ ఫోన్ లతో పాటు సుమారు 3,75,000 రూపాయల విలువ కల్గిన మొత్తం 25 సెల్ ఫోన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, సీ సీ ఎస్ ఎస్ఐ రమేష్, పోలీస్ కానిస్టేబుల్లు రాజు, రామ కృష్ణ, రవీందర్, రమేష్, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల చిన్నారిపై జరిగిన ఘటన మానవత్వానికే మచ్చ : ఎండి వాసీమ్

**కొడంగల్,మార్చి 27(నినాదం):** వనపర్తిలోని ఓ ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్న మూడేళ్ల చిన్నారి పై జరిగిన ఘటన మానవత్వానికే మచ్చ అని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ ఘనటకు పాల్పడిన హాస్టల్ వార్డెన్ పై ఫోక్సో చట్టం కింద నమోదు చేసి, శిక్షించాలని, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ లను ముద్దాయిలు గా ప్రకటించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో నిందులపై చర్యలు తీసుకోవాలని, లేనియెడల రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.



## జాతీయ రహదారిపై ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలి

### ఎం.పి. రఘురామిరెడ్డికి వివిధ సమస్యలపై వినతిపత్రాలు అందజేత






**పాలేరు మార్చి 27( నినాదం):** కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి పై నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లను ఏర్పాటు చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి కి వినతి పత్రం ను అందించారు. శుక్రవారం పర్యటన నేలకొండపల్లి మండలం లో పర్యటన సందర్భంగా సామాజిక కార్యకర్త ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో ఎంపి ని కలిసి వినతి పత్రం అందించారు. చారిత్రక ప్రదేశం నేలకొండపల్లి లో పాయింట్ లేకపోవటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో ఉన్న మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ను పరామర్శించారు. ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మృతి చెందిన వాక రంగయ్య కుటుంబంను ఓదార్చారు. అనంతరం కొత్తకొత్తూరు, నాచేపల్లి, మంగాపురంతండా వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, వెంకన్న, బొందయ్య, భద్రయ్య, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కుక్కల. నరేష్, కడియాల నరేష్, మేకల వెంకటేశ్వర్లు, గోబ్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా 102 సేవలు



**దుబ్బాక, మార్చి 27 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా 102 అంబులెన్స్ సేవలు గర్భిణీ స్త్రీలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. గర్భిణీలను సురక్షితంగా ఆసుపత్రులకు చేర్చడమే కాకుండా, ప్రసవం అనంతరం తల్లి-బిడ్డలను క్షేమంగా వారి ఇంటికి చేర్చడంలో ఈ సేవలు విశేషమైన స్పందన పొందుతున్నాయి. మార్చి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 25,597 మంది లబ్ధిదారులను సురక్షితంగా ఇంటికి చేర్చినట్లు ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్  మేనేజర్ మార మల్లేష్ తెలిపారు. ఈ సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లాలంటే ఆటోలు లేదా ఆర్టీసీ బస్సులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం 102 సేవలు అందుబాటులోకి రావడంతో గర్భిణీలను సమయానికి ఆసుపత్రికి చేర్చడం, ప్రసవం అనంతరం సురక్షితంగా ఇంటికి తీసుకురావడం సులభమైంది. ప్రత్యేకించి పేద ప్రజలకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారాయి. 102 సేవలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నాపురం స్మశాన వాటికలో వృద్ధుడి మృతి



**జవహర్‌నగర్, మార్చి 27 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని చెన్నాపురం స్మశాన వాటికలో వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మరణించిన వ్యక్తి సుమారు 50 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉంటాడని చెన్నాపురం ప్రాంతంలో భిక్షాటన చేస్తూ ఉంటాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దావకానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శనివారం, తెలంగాణ
28 మార్చి 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## రాములోరి కళ్యాణానికి హాజరైన హనుమాన్ భక్తులు..



**చేవెళ్ల, మార్చి 27(నినాదం):** రాములోరి కళ్యాణానికి హనుమాన్ భక్తులుగా హాజరుకావడం మా అదృష్టంగా భావిస్తున్నాం అని దీక్షపరులు తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ఉన్న రామాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ పవిత్ర దినాన స్వామివారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నామని నియమ నిష్ఠలతో దీక్ష కొనసాగిస్తూ శ్రీరాముడి కృప పొందాలని కోరుకుంటున్నాం అని దీక్షపరులు తెలిపారు. వారు సమూహంగా జయ నినాదాలతో ఆలయానికి చేరుకోవడంతో ఆధ్యాత్మికతతో సంతరించుకుంది.

## స్నేహితుని కుటుంబానికి చిన్నారుల సహాయం



**భీమదేవరపల్లి, మార్చి 27 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో చిన్నారులు చూపిన మానవత్వం అందరినీ కదిలించింది. గ్రామానికి చెందిన పార్నందుల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మృతుడి కుమారుడు చెర్రీ గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. తన స్నేహితుని తండ్రి మరణించిన విషయం తెలిసిన సహపాఠులు చరణ్, తనీష్, విగ్నేష్, నిశాంత్, జగదీష్, ఎండి తౌఫిక్, ఆకర్షిత్, వర్షిత్, గ్రీష్మ, లక్ష్మి, సాహితీ, ఐశ్వర్య, అద్విక, ధన్వి, శ్రీ, సహస్ర, ప్రణవి, వర్షిక, లక్ష్మి సాయి తదితరులు తమ వద్ద ఉన్న డబ్బును పోగుచేసి 50 కేజీల బియ్యాన్ని కొనుగోలు చేసి చెర్రీ కుటుంబానికి అందించారు. చిన్నారుల ఈ సహాయం గ్రామంలో అందరి హృదయాలను హత్తుకుంది. ఇంత చిన్న వయసులోనే సహానుభూతి, మనుష్యత్వాన్ని చూపిన ఈ విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రశంసిస్తున్నారు. వారి ఈ చర్య ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## కనుల విందుగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





**గుండాల, మార్చి 27 (నినాదం):** మండల కేంద్రంలోని గుండాల రామాలయం పడుగొనిగూడెం రామాలయం లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం కనుల విందుగా అంగరంగ వైభవంగ జరిగింది. ఉదయం శ్రీ సీతారాములను పల్లకిలో ఊరేగింపుగా పురవీధులనుండి మండపానికి తీసుకువచ్చారు. 10 గంటలకు స్వామి వారి కళ్యాణం ప్రారంభమైంది సీతమ్మను శ్రీరాముడు పరిణయమాడాడు సీతమ్మ మెడలో రామయ్య మాంగల్య ధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కనులారా తిలకించేందుకు భక్తజనంతో రామాలయాలు కిక్కిరిసిపోయాయి. సాయంత్రం ద్విచక్ర వాహనాలపై జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ నినాదంతో గుండాల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుక్కోవల్లూరి వెంకటేశ్వర స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు కాదు.. ముల్కనూర్ ఆసుపత్రికి సదుపాయాలు పెంచండి

### బీఎస్పీ మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు డిమాండ్



**భీమదేవరపల్లి, మార్చి 27 (నినాదం):** ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 24 గంటల వైద్య సేవలు అందించడంలో విఫలమైందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు విమర్శించారు. వైద్య శిబిరాల పేరుతో కాలయాపన చేయకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందే విధంగా అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలు, సదుపాయాలు కల్పించాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రతిపాదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లభించలేదని, ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# ముత్తారంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన అభయాంజనేయ స్వామి ఆలయం





**భీమదేవరపల్లి మార్చి 27 (నినాదం):** భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామనవమి పండుగను పురస్కరించుకుని శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా, భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కళ్యాణోత్సవ సమయంలో భక్తులు "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. గ్రామస్తులు మరియు సమీప గ్రామాల నుండి వచ్చిన భక్తులు కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదంగా అన్నదానం చేసి, అందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ సంధానకర్తలు శిలగాని వరలక్ష్మి విజయ్ కుమార్, శిలగాని కల్పన అజయ్ కుమార్, శిలగాని వసంత రాజ్ కుమార్, శిలగాని రమాదేవి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు కార్యక్రమం విజయవంతం కావడానికి ముందుండి ఏర్పాట్లు చేశారు. ఈ పవిత్ర వేడుకలో హవల్దార్‌పల్లి యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కత్తులు అజయ్ కుమార్, శివ, అజయ్, సారథి, తిరీష్, హరీష్ తదితరులు సేవాభావంతో కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లలో సహకరించారు. భక్తులకు నీరు, ప్రసాదం పంపిణీ చేయడం, క్రమబద్ధంగా కార్యక్రమం నిర్వహించేందుకు యువత సహకరించింది. గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు ఇలా అన్ని వయసుల వారు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కుటుంబ సౌఖ్యం, శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. మొత్తం కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగి గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.

## 30న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు




**గుండాల, మార్చి 27 (నినాదం):** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా గురువారం గుండాల మండలం కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ పార్టీ ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో టి యు సి ఐ జిల్లా నాయకులు కొమరం శాంతయ్య మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికుల సమస్యలపై మధ్యాహ్న భోజన కార్మికుల ఆశా వర్కర్ల అంగన్వాడీ టీచర్స్ సమస్యలపై నిరంతర ఉద్యమాలు టి యు సి ఐ నిర్వహిస్తుందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను,కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తే (టి యు సి ఐ) అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలకు ప్రతినభూనుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జరుగుతున్న శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు 1.పారిశ్రామిక సంబంధాల, 2. వేతన, 3. సామాజిక భద్రత, 4. వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితు ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టదాయకమన్నారు ప్రతులను తగలబెట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు నిరసన తెలియజేయడానికి ఈనెల 30న జిల్లా సెంటర్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు యనగంటి రమేష్, దుగ్గి రాంబాబు, కోడూరి జగన్, మాచర్ల కోటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పెట్రోల్ తాగి యువకుడు మృతి



**దుబ్బాక మార్చి 27 (నినాదం):** దుబ్బాక మండలం లచ్చపేట శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో పెట్రోలు తాగిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన ఎండి ఫయాజ్ (22) నిరుద్యోగంగా ఉండి మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 16న లచ్చపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల వెనుక మద్యం మత్తులో తన ద్విచక్ర వాహనంలోని పెట్రోలు తాగి, స్నేహితుడు రాజుకు సమాచారం అందించాడు. స్నేహితులు, కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని దుబ్బాక, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి ఫయాజ్ మృతి చెందాడు. మృతుని చిన్నాన్న ఎండి ఫరూక్ ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





### • కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి, మార్చి 27 (నినాదం):** శ్రీరానవమి వేడుకలను నియోజకవర్గ ప్రజలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి రామాలయాల్లో, హనుమాన్ దేవాలయాలలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల కల్యాణాన్ని కన్నులపండువుగా అర్చకులు జరిపించారు. అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు హాజరయ్యారు. స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగ తిలకించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముని దివ్య కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. పండుగ ఉత్సాహంలో భక్తులతో కలిసిమెలిసి పాల్గొన్న ఆయన, ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలను మార్గదర్శనం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్ యాదమ్మ వెంకయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ





**చేగుంట మార్చి 27 (నినాదం):** చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్. పాల్గొన్నారు. అదేవిధంగా చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ చేగుంట మండల కేంద్రంలో గల హనుమాన్ ఆలయంలో, శ్రీ సీతారామ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొని సీతారాములను దర్శించుకున్న చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.పవిత్రమైన శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని భక్తి,ఆధ్యాత్మికతల సమ్మేళనమైన శ్రీ సీతారాములవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్న .ఈ సందర్భంగా చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పుణ్య సందర్భంలో ప్రజలందరికీ హృదయపూర్వకంగా శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి కుటుంబం, ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలతో వికసించాలని, సమాజంలో న్యాయం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పటిష్టం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ పవిత్రమైన శ్రీ రామ నవమి పర్వదినం ప్రతి ఇంట సంతోషాలు నింపి, ప్రతి హృదయంలో భక్తి, విశ్వాసాలను, వెలిగించాలని, కోరుకుంటూ, మరొక్కసారి హృదయపూర్వక, శుభాకాంక్షలు, తెలియజేశారు. వారితో పాటు శ్రీ సీతారాములను దర్శించుకున్న నాగేష్ గుప్తా,రవీందర్,శ్రీనివాస్, శంకర్,లింగమూర్తి, కృష్ణమూర్తి,రవి తదితరులు పాల్గొని శ్రీ సీతారాములవారిని దర్శించుకున్నారు.

## మూగబోయిన పేదల పెన్నిధి గరీబోళ్ల కిరణం


### • కాంగ్రెస్ నాయకుడు కన్నేరాజు కన్నుమూత





**జవహర్‌నగర్, మార్చి 27 ( నినాదం):** జవహర్ నగర్‌లో విషాదం చోటుచేసుకుంది.జవహర్ నగర్ నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం పోరాడిన ధీశాలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గరీబోళ్ల నాయకుడు, కన్నేరాజు తుదిశ్వాస విడిచారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని కార్మిక నగర్ లోని తన స్వగృహంలో ఆయన మృతి చెందడం స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.పేదల కోసం అలుపెరగని పోరాటం చేసిన దీశాలి కేవలం నాయకుడిగానే కాకుండా, పేదల పక్షపాతిగా చిరస్మరణీయమైన సేవలు అందించారు. ముఖ్యంగాఇళ్ల స్థలాల సాధన సుమారు 1500 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిది.కార్మిక బంధువు కార్మిక నగర్ ఏర్పాటులో అక్కడి ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయనది కీలకపాత్ర. కన్నేరాజు మరణం పట్ల జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "కన్నేరాజు మరణం కాంగ్రెస్ పార్టీకి జవహర్ నగర్ ప్రజలకు తీరని లోటు.1500 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప నాయకుడు ఆయన. పేదల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ గుర్తుంటుంది."అని శ్రీకాంత్ యాదవ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. జవహర్ నగర్ కాంగ్రెస్ తమ సీనియర్ నాయకుని మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసింది.తన నాయకుడిని కోల్పోవడంతో కార్మిక నగర్ వాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. కన్నేరాజు భౌతిక కాయానికి నివాళు లర్పించేందుకు భారీగా అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు తరలివస్తున్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**మల్లార్, మార్చి 27 (నినాదం):** శ్రీరామ నవమి సందర్భంగా మల్లారం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, మంగళసూత్ర దాత అవేర్నేని ప్రకాశరావు (మాజీ ఎంపీటీసీ), విగ్రహాల దాత, ఆలయ చైర్మన్ కోట సమ్మయ్య, ఉప సర్పంచ్, అవేర్నేని పురుషోత్తం రావు,వార్డ్ సభ్యులు, పాల్గొన్నారు. భజన బృందం, మహిళలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో శోభాయాత్రలో కోలాటాలు,నృత్యాలు, భజనలు, కీర్తనలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. పూల హారతులతో స్వామివారిని ఘనంగా ఊరేగించారు.కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

## ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం



**అల్వాల్, మార్చి 27 (నినాదం):** మాచాబోలారం, మహాత్మా గాంధీ నగర్ కాలనీ మాచాబోలారంలోని మహా గణపతి దేవస్థానంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణం వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ పుణ్య కార్యక్రమాన్ని దేవస్థానం ఛైర్మన్ శ్రీ నరహరి రావు గారు వారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వితరణ చేయబడింది. ఈ కార్యక్రమం భక్తి, నిబద్ధత మరియు ఆధ్యాత్మిక ఉత్సాహంతో విశేషంగా ఆకట్టుకుంది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
28 మార్చి
2026




# శ్రీరామ నవమి దేశానికి ఐక్యత ధర్మబలం అందించాలి

**ప్రతి పౌరుడికి శ్రీ రాముడి ఆశీస్సులు ఉండాలి**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 27 (నినాదం)** శ్రీరామనవమి దేశానికి ఐక్యత, ధర్మబలం అందించాలని, ప్రతి పౌరుడిపై శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీరామ నవమి సందర్భంగా శు క్రవారం పలు ఆలయాల్లో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని సాయి నగర్ కాలనీలో (రామాలయం) ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో, మర్రికుంట, లక్ష్మీ నరసింహ కాలనిలో, కే డి అర్ నగర్ లో, రాజానగరంలో, నాగవరంలో, పీర్ల గుట్టలో, 23వ వార్డులో, బాలానగర్(రామ్ నగర్) లో, గాంధీనగర్ ప్యాటగడ్డ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ



సీతారాముల కళ్యాణ మహోత్సవాన్నికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో ముచ్చటించి అన్న ప్రసాదం స్వీకరించారు. మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నీలస్వామి, గులాం ఖాదర్, విష్ణు సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, స్వాతి హరిబాబు, శిరీష రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద, విజయ్ నిర్మలమ్మ, నాగన్న



యాదవ్, స్టార్ రహీం, సునీల్ వాల్మీకి, గౌడ నాయక్, చిట్యాల రాము, కుమ్మరి యాదమ్మ సత్యం, రమేష్ నాయక్, బాలరాజు, ఆరిఫ్, ఏకే.పాషా, సుధాకర్, వెంకటేశ్వర్ గౌడ్, పెద్దముకుల రవి, కరుణాకర్, వెంకట్ స్వామి, భాను తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగాలి

**ఎమ్మెల్సీ దండే విఠల్.. సిర్పూర్ నియోజకవర్గంలో డ్రోన్ల పంపిణీ**




**కాగజ్ నగర్ మార్చి 27(నినాదం ) :** వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కాగజ్ నగర్ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ పథకం కింద మంజూరైన డ్రోన్ స్ప్రే మెషీన్లను ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఈ డ్రోన్లను కేటాయించారు కొత్తపేట.దహేగావ్ గురుడు పేట ఈ సంఘాలకు 40 శాతం భారీ సబ్సిడీతో ఈ డ్రోన్ స్ప్రే మెషీన్లను అందజేశారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ రైతులు సాగులో శ్రమను తగ్గించుకుని దిగుబడిని పెంచుకోవడానికి ఆధునిక యంత్ర పరికరాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పురుగుల మందుల పిచికారీ చేయవచ్చని తెలిపారు. యంత్రాల వినియోగంపై ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి ఏ ఓ వెంకటీ, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈఓ రేష్మిత, సొసైటీ సీఈఓలు సతీశ్, బక్కయ్య, రాజేష్ పాల్గొన్నారు. వీరితో పాటు డ్రోన్ కంపెనీ ప్రతినిధులు, డీలర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.



**మల్కాజిగిరి, మార్చి 27 (నినాదం) :** మౌలాలి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు వేద పండితులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అసోసియేషన్ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అప్పారావు , కుటుంబరావు, కిరణ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు .



## పరదా నిబంధనపై నిర్లక్ష్యం

**మంచిర్యాల, మార్చి 27 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారులపై చెత్త లోడుతో వెళ్తున్న వాహనాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను తరలించే వాహనాలు రోడ్డుపైకి వస్తే వాటి నుంచి వచ్చే దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాక వాహనాల నుంచి చెత్త ఎగిరి వెనుక నుంచి ప్రయాణించే వారిపై పడుతుంది. చెత్తను తరలించే వాహనాలపై టార్పాలిన్ కప్పి తాడుతో గట్టిగా కట్టిపెట్టాలి. కార్పొరేషన్ ప్రయాణించే చెత్త సేకరణ వాహనాలకు టార్పాలిన్ కవర్లు కప్పడం లేదు. దీంతో వాహనాల నుంచి చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలు గాలిలో ఎగిరి పడిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి టార్పలిన్ కవర్లు కప్పి వేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిపివేతపై సమరం

**కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలకు పిలుపు**
**దశల వారీ ఆందోళనలకు టిబిజికెఎస్ కార్యాచరణ**
**టిబిజికేస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ**

**కొత్తగూడెం, మార్చి 27(నినాదం) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య సమావేశంలో సింగరేణి సంస్థలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి టిబిజికెస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలను ఎత్తివేసే కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో గోల్డెన్ హ్యాండ్‌షేక్ పేరుతో వేలాది మంది కార్మికులను తొలగించిన విధానాన్ని ప్రస్తుతం కూడా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నిన్న అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన నియామకాలపై అవకతవకల ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా విజిలెన్స్, ఏసీబీ విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, అనారోగ్యంతో ఉన్న కార్మికులను మెడికల్ బోర్డుకు పిలవకుండా నిలిపివేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను విస్మరించి కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. సుమారు 2000 మంది కార్మికులు అనారోగ్యంతో మెడికల్ బోర్డు కోసం



గత ఏడాది నుంచి ఎదురుచూస్తున్నారని తెలిపారు. రెగ్యులర్ మెడికల్ బోర్డు లేకపోవడంతో అనేక కార్మికులు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, సంస్థలో అవినీతి, అక్రమాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాలంటే కార్మిక వర్గం మొత్తం మేల్కొని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో నిరసన కార్యక్రమాల షెడ్యూల్‌ను ప్రకటించారు. 28-03-2026న అన్ని మైన్స్, విభాగాల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన, 30-03-2026న కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ముందు భారీ నిరసన చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పీవీకే 5-ఇంక్లైన్ మైన్ పిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ మెంబర్లు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్, మాదాసు ఈశ్వరరావు, మారపాక తిరుపతి, గిన్నారపు ఎంటెక్ మహేందర్, బాలాజీ, మల్లారపు సూరజ్, జిమ్మిడి అనుదీప్, కంచర్ల రాజేష్, మహమ్మద్ అన్వర్, విజయభాస్కర్, మద్దెల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి స్మృతికి ప్రజా సేవగా చలివేంద్రం



**కోదాడ,మార్చి 27(నినాదం):** పట్టణానికి చెందిన దుకాణదారుడు పోట్ల సంపత్ కుమార్ తన తండ్రి కీర్తిశేషులు బోట్ల విశ్వనాథం గారి జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. కేవలం వేసవి కాలంలోనే కాకుండా ప్రతిరోజూ ప్రజలకు ఉపయోగపడేలా ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ ప్రయాణికులు, స్థానికులు చల్లని తాగునీరు తీసుకుంటూ దాహార్తిని తీర్చుకుంటు న్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో ఈ సదుపాయం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, "నా తండ్రి జ్ఞాపకార్థంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాను" అని తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఖానాపురంలో ఘనంగా రాములోరి కళ్యాణం

**కోదాడ,మార్చి 27(నినాదం):** అనంతగిరి మండలంలోని ఖానాపురంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పురోహితులు మామిడాల వంశీకృష్ణ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు, భజంత్రీల నడుమ సాగిన ఈ కమనీయ వేడుకను భక్తులు భారీ సంఖ్యలో వీక్షించి తరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దేవాలయం చైర్మన్ గింజుపల్లి సురేష్,సర్పంచ్ కంటు లాజర్,ఉప సర్పంచ్ జగన్, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**అనర్గళంగా వేదమంత్రోచ్చరణ చేసిన చిన్నారి..**

ఖానాపురం గ్రామంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో చిన్నారి గాయత్రి తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. పురోహితుడు వంశీకృష్ణ కుమార్తె అయిన గాయత్రి అనర్గళంగా వేదమంత్రాలను ఉచ్చరించి కార్యక్రమాన్ని నిర్వహించింది. సాధారణంగా దేవాలయాల్లో పురుషులే పురోహితులుగా ఉంటారు, కానీ ఈ వేడుకలో చిన్నారి పురోహితురాలిగా వ్యవహరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది....

# మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**చింతపల్లి, మార్చి 27(నినాదం) :** మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అపూర్వ వైభవంతో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలు భక్తి భావం, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడాయి. మండలంలోని తీదేడు, చింతపల్లి, కురుమేడు, వీటి నగర్, వింజమూరు, తదితర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణాలు పూలతో అందంగా అలంకరించబడగా, భజనలు, కీర్తనలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, వింజమూరులోని శ్రీ హరిహర క్షేత్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మండల కేంద్రంలోని పురోహితుడు ఆదిత్య సత్యనారాయణ శర్మ స్వగృహములో శ్రీ సీతారాముల కళ్యాణం ఎంతో కమనీయంగా, నిర్వహించగా భక్తులు ఎంతో పారవశ్యముతో కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీరాముని ఆదర్శాలు సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద



సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకలు గ్రామాల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతకు దోహదం చేస్తాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య ,పావని దంపతులు, శ్రీ హరి హర క్షేత్ర చైర్మన్ కావేటి యాదమ్మ పకీర, తేరేటిపల్లి గురునాథం దంపతులు,తీదేడు గ్రామంలో సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సమస్యలు తీర్చేందుకు ప్రజల వద్దకే నాయకులు

**చెన్నూర్ మార్చి 27 (నినాదం) :** చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం రోజు మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలపై వార్డు కౌన్సిలర్ అజీముద్దిన్ మహమ్మద్ ఆధ్వర్యంలో గడప గడప కు తిరిగి వార్డులో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను నేరుగా అడిగి తెలుసుకు న్నారు....ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ కొట్టే సాయికిరణ్, చెన్నూర్ ఏఎమ్సి డైరెక్టర్ జైనుల్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....



## అంగరంగ వైభవంగా

# సీతారాముల కళ్యాణం




**వలిగొండ, మార్చి 27 (నినాదం):** మండల పరిధిలోని సంగెం, వర్కట్ పల్లి, గోకారం, ఆరూర్, మత్స్యగిరి గుట్ట, వేములకొండ, వెలువర్తి, మొగిలిపాక, కంచనపల్లి, మాందాపురం, లింగరాజుపల్లి, నాతాళ్ళగూడెం గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా పలు ఆలయాలలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణ నడుమ వందలాదిమంది భక్తుల సమక్షంలో కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను పలు గ్రామాల సర్పంచ్ లు ఆలయ చైర్మన్లు, ధర్మకర్తలు స్వామివారికి సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి, వరికుప్పల మల్లేశం, బాతరాజు ఉమా బాలనరసింహ, బద్దం సంజీవరెడ్డి, ఉండాడి వెంకటేశం, మీసాల శేఖర్, అరవింద్ రెడ్డి, ముత్యాలు, భీమిడి లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, సర్పంచులు సుక్క ముత్యాలు, సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి, పడమటి మమత, ఏర్పుల వెంకటేశం, రేసు బుచ్చిరెడ్డి, బొడిగె లింగస్వామి, వార్డు సభ్యులు, ధర్మకర్తలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

